క్లుప్తంగా

చదరంగం పోటీల్లో వనజిత్ ప్రతిభ


వనజిత్‌కు బహుమతి అందిస్తున్న దృశ్యం

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి జోనల్‌స్థాయిలో గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో వీకింగ్స్ చెస్ అకాడమి నిర్వహించిన తాళ్లూరి సుధా సౌందర్యం మెమోరియల్ ట్రస్ట్ చెస్ టోర్నమెంట్‌లో సత్తుపల్లి వీవీ విద్యాలయం విద్యార్థి గుంటుక వనజిత్ ప్రతిభచూపి ప్రథమ బహుమతి సాధించాడు. వనజిత్‌కు అకాడమి డైరెక్టర్ కిరణ్‌కుమార్, పాఠశాల డైరెక్టర్ దాసరి ప్రభాకర్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతి అందించగా.. విద్యాలయం కరస్పాండెంట్ ఒగ్గు భగవాన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జి.వంశీకృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక


చంద్రకళ

ఎర్రుపాలెం: ఖమ్మం జిల్లా ఖో–ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ మహిళల విభాగంలో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకుగానూ ఎర్రుపాలెం గ్రామానికి చెందిన చంద్రకళ ఎంపికైనట్లు ఆ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నర్సయ్య తెలిపారు. ఈ నెల 4న జిల్లాలో కల్లూరు మండలకేంద్రంలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో ఈమె అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. ఈ పోటీలు వరగంల్‌లో ఈనెల 7వ నుంచి 10వ వరకు జరుగుతాయన్నారు. దీంతో విద్యార్థిని పీడీ వేణు, తదితరులు అభినందించారు.

రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్‌కు విద్యార్థి ఎంపిక

సత్తుపల్లి(పెనుబల్లి): మండలంలోని టేకులపల్లి మోడల్ స్కూల్ విద్యార్థిని మౌనిక ఈ నెల 21న నిర్వహించనున్న రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్‌కి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రూపస్ తెలిపారు. ఖమ్మంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. దీంతో మౌనికను ప్రిన్సిపాల్ రూపస్, ఉపాధ్యాయులు శ్రీదేవి, రాంప్రసాద్, నాగమణి, రాంబాబులు అభినందించారు.

ఎన్‌ఎస్‌ఎస్ యూత్ ఫెస్టివల్‌లో విద్యార్థుల ప్రతిభ

చింతకాని: ఖమ్మం కవిత డిగ్రీ కళాశాలలో శనివారం రాత్రి జరిగిన కాకతీయ యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ యూత్ ఫెస్టివల్ కార్యక్రమంలో మండలంలోని నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. జిల్లాస్థాయి సోలో ఇన్‌స్ట్రుమెంట్స్ విభాగంలో గ్లాడ్ ఐన్‌స్టెయిన్.. ప్రథమ స్థానం సాధించగా.. రంగోలి విభాగంలో షేక్.సన తృతీయ, గ్రూప్ జానపద నృత్య ప్రదర్శనలో రమ్యశ్రీ, హారిక ద్వితీయ స్థానాన్ని సాధించారు. దీంతో బహుమతులను కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కృష్ణార్జునరావు అందుకున్నారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ నవీన్‌బాబు, అధ్యాపకులు బిందు, రాంబాబు, మల్లయ్య అభినందించారు.

కోడి పందేలు నిర్వహించొద్దు..

కల్లూరురూరల్: సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైనా జూదరులు కోడిపందేల స్థావరాలు ఏర్పాటు చేసినా.. ఆడించిన కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని కల్లూరు ఎస్సై హరిత స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని కోరారు. కోడి పందేలపై గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు.

లారీ డ్రైవర్ల నిరసన

మధిర: తమ న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం లారీ డ్రైవర్లు మధిర పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. మధిర వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుంచి అంబేద్కర్ సెంటర్ మీదుగా ర్యాలీ కొనసాగింది. సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు శీలం నరసింహారావు మాట్లాడుతూ.. ఇకనైనా లారీ ఓనర్స్ డ్రైవర్ల డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పడకంటి మురళి, మందా సైదులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

చింతకాని: మండలంలోని సీతంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు సీసీ రోడ్డుకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నుంచి డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మంజూరు చేసిన రూ.15 లక్షల నిధులతో గ్రామంలో సీసీ రోడ్డును నిర్మించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భాస్కర్, గోవిందరావు, కొండలరావు, బస్వయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

వణికిస్తున్న వానరాలు

గుంపులు గుంపులుగా సంచరిస్తున్న కోతులు

- ఇళ్లు, పంటలను నాశనం చేస్తున్న వైనం..
- పట్టించుకోని పంచాయతీ సిబ్బంది
- ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు


తల్లాడ జాతీయ రహదారిలో..


తల్లాడ పోలీస్ స్టేషన్ ప్రహరీపై సంచరిస్తున్న కోతులు

తల్లాడ: మండలంలో కోతుల బెడద తీవ్ర రూపం దాల్చింది. ఒక రకంగా మండల ప్రజలు, కోతుల మధ్య కొన్నేళ్లుగా ఒక యుద్ధమే జరుగుతుంది. ఒక్కసారిగా పదుల సంఖ్యలో వచ్చి ఇంట్లో ఉన్న వస్తువులను ఎత్తుకెళ్లడం, చిందర వందర చేయడం తల్లాడ, పరిసర గ్రామాల్లో కోతులు నిత్య కృత్యం. వాటిని చూస్తే.. చిన్న పిల్లలు, పెద్దలు గడగడలాడిపోతున్నారు. చేతిలో ఉన్న వాటిని లాక్కెళ్లడంతో పాటు అవి ఎక్కడ తమని కరుస్తాయోనని భయపడుతున్నారు. తల్లాడ మేజర్ పంచాయతీలో గుంపులు, గుంపులుగా కోతులు సంచరిస్తున్నా పట్టించుకొనే నాథుడు లేడని ప్రజలు వాపోతున్నారు. ఇక్కడ కోతుల సమస్యే ప్రధాన సమస్యగా మారింది. రోడ్లమీద, పంట పొలాల్లో, ఇళ్లలో, షాపుల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇలా ఎక్కడ పడితే అక్కడ కోతులు సంచరిస్తూ వాటికిష్టమొచ్చినట్లుగా నానా బీభత్సం చేస్తున్నాయి.

పట్టించుకోని గ్రామ పంచాయతీ..

పదివేల జనాభా కల్గి ఉన్న తల్లాడలో ప్రధాన సమస్యగా ఉన్న కోతుల సంచారంపై మేజర్ పంచాయతీ దృష్టిపెట్టాల్సి ఉంది. కోతుల నివారణకు కొండ ముచ్చులను తీసుకొచ్చి వీదుల వెంట తిప్పడం, కోతులను తరమడం చేయాల్సి ఉంది. ఆరేళ్ల క్రితం తల్లాడ పంచాయతీలో కోతులను పట్టిచేందుకు గ్రామంలో కమిటీగా ఏర్పడి ప్రతి ఇంటికి రూ.500 చొప్పున వసూలు చేసి ఆ డబ్బులతో కోతులను పట్టించారు. పూర్తి స్థాయిలో కోతులను పట్టక పోవడంతో సమస్య మరింత తీవ్రంగా ఉంది. వాటి సంతాన ఉత్పత్తి కూడా ఆరునెలలకోసారి కావడంతో ఇక కోతుల సంఖ్య విపరీతంగా పెరిగింది. దీంతో తల్లాడ ప్రజలతో పాటుగా పరిసర గ్రామాల ప్రజలు కోతులంటే గడగడలాడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితిపై అధికారులు, పంచాయతీ సిబ్బంది, పాలక వర్గం దృష్టి పెట్టి కోతుల సమస్య నుంచి కాపాడాలని స్థానికులు వాపోతున్నారు.

ఊరిబయటే వదులుతున్నారు..

తల్లాడ మండల కేంద్రం రాష్ట్రీయ రహదారిలో ఉండటం వల్ల ఇతర ప్రాంతాల నుంచి కోతులను పట్టించి ఇక్కడ రోడ్లపై రాత్రి పూట వదిలి వెళ్తున్నారు. కోతులు పట్టాక అడవుల్లో వదలకుండా.. వాటిని ఊరుబయట రోడ్లపై వదలడంతో అవి మళ్లీ గ్రామంలోకి ప్రవేశిస్తున్నాయి. తల్లాడలో నెలలో పదుల సంఖ్యలోనే కోతుల దాడికి గాయపడిన వారు ఉన్నారు. తల్లాడ పీహెచ్‌సీలో వ్యాక్సిన్ కోసం నెలలోనే పదిహేను మంది వరకు వస్తున్నారు. కోతుల గుంపును కర్రల ద్వారా వెళ్ల గొట్టినా మళ్లీ తెల్లారే సరికి వస్తున్నాయి.

మొక్కలు, పంటలపై కూడా..

తల్లాడ పంచాయతీతో పాటుగా.. పరిసర గ్రామాల్లో హరితహారం కింద రోడ్డు పక్కన నాటిన మొక్కలను విరగ్గొడుతున్నాయి. ఇళ్లలో వేసుకున్న పూలు, పండ్లు మొక్కలను కూడా పీకివేస్తున్నాయి. ఇక తల్లాడలో షాపుల వారు పరిస్థితి కోతులతో భరించరాని తలనొప్పిగా ఉంది. మంగాపురంలో ఆకు కూరలు, కూర గాయలు ఎక్కువగా పండిస్తుంటారు. నారాయణపురంలో మొక్కజొన్న పండిస్తారు. ప్రస్తుతం సీజన్ కావడంతో కోతులు ఆ పంటలను పాడు చేసే పనిలో నిమగ్నం కాగా.. రైతులు వాటిని తరిమే పనిలో ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం ఉండటం లేదు.

చర్యలు తీసుకోవాలి..



తల్లాడ మేజర్ పంచాయతీలో కోతుల సమస్య తీవ్రంగా ఉంది. ఇంట్లో నుంచి బయటకు వస్తే చాలు కోతులు మీద కొస్తూ.. భయపెడుతున్నాయి. గుంపులు, గుంపులుగా వచ్చి దాడి చేస్తున్నాయి. కోతుల నివారణకు చర్యలు తీసుకోవాలి

– మొక్కా వెంకటలక్ష్మి, తల్లాడ

కోతుల మయం..



తల్లాడలో కోతుల మయంగా ఉంది. ఇళ్లలోకి వచ్చి వస్తువులను పాడు చేస్తున్నాయి. ముఖ్యంగా వంట గదిలోకి ప్రవేశించి ఏది పడితే అవి ఎత్తుకెళ్తున్నాయి. ఎన్ని సార్లు తరిమినా మళ్లీ వస్తున్నాయి. తలనొప్పిగా కోతుల సమస్య ఉంది.

– సమ్మెట రాధమ్మ, తల్లాడ

పార్టీలో కష్టపడే వారికే గుర్తింపు


నాయుడు సత్యం దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే, మిత్ర మండలి సభ్యులు

వైరా: కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికే గుర్తింపు ఉంటుందని, రానున్న రోజుల్లో అలాంటి వారికే పదవులు పదవులు వరిస్తాయని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. ఆదివారం వైరా మిత్ర మండలి ఆధ్వర్యంలో రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన నాయుడు సత్యనారాయణ(సత్యం)కు సత్కార కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వర్తక సంఘం అధ్యక్షుడు వనమా వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ.. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నాయుడు సత్యనారాయణకు రాష్ట్రస్థాయి పదవి రావడం ఈ ప్రాంతానికే గర్వ కారణమన్నారు. అనంతరం నాయుడు సత్యనారాయణ, విజయ దంపతులను వైరా మిత్ర మండలి, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఘనంగా సన్మానించారు. అంతకు ముందు స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి వైరా వాసవీ కల్యాణ మండపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు రంగారావు, సత్యనారాయణ, వెంకటనర్సిరెడ్డి, నాగి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి..

వైరారూరల్: మండలంలోని గరికపాడు వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం ఉండి విప్పలమడక, లింగన్నపాలెం గ్రామాలను విడదీసి 'విప్పలమడక' ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంగా ఏర్పాటు చేయాలని కోరుతూ.. ఆదివారం ఆయా గ్రామాల రైతులకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఇరవైఏళ్ల కిందట సహకార వ్యవస్థలో మార్పులు, లాభనష్టాలను పరిగణలోకి తీసుకోని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలను కుదించి విప్పలమడకను గరికపాడు సొసైటీలో కుదించినట్లు వినతిలో వివరించారు.

కేటీఆర్‌ను కలిసిన జెడ్పీ మాజీ చైర్మన్


కేటీఆర్‌తో లింగాల కమల్‌రాజ్

మధిర: నూతన సంవత్సరం సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావుని ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ ఆదివారం హైదరాబాదులో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు బీఆర్‌ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావును, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను, ఖమ్మం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నేతలు కమల్ రాజును ఆత్మీయ అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు.

ఇళ్ల స్థలాలు కేటాయించాలి

తల్లాడ: మండలంలో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తల్లాడ ప్రెస్‌క్లబ్ తీర్మానించింది. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు జి.నారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో.. గౌరవ అధ్యక్షుడు డి.అజయ్‌కుమార్ మాట్లాడారు. జర్నలిస్టులు నైతిక విలువలతో పనిచేయాలన్నారు. మండలంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఇళ్ల స్థలాలకు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు ఎండి.ముస్తఫా, ఎం.జయరాజు, నరసింహాచారి, రోబో, యాకోబు, ప్రసాద్, సురేష్, చలపతిగౌడ్, షేక్ సైదా, రవి, నాగబాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భూమిలేని పేదలందరికీ రూ.12 వేలు ఇవ్వాలి

చింతకాని: తెల్ల రేషన్‌కార్డు కలిగిన నిరుపేద కుటుంబాలకు రూ.12 వేలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పగిడిపల్లి ఏసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని నేరడ గ్రామంలో నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులకు నగదు ఇవ్వని పక్షంలో వ్యకాస ఆధ్వర్యంలో పెద్దెత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు దస్తగిరి, పెరిక ప్రభాకర్, ఆది, జానికీరాములు పాల్గొన్నారు.

సన్మానం..

కల్లూరు: కల్లూరు పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దబోయిన రామ్ నరసింహారావుకు ఆదివారం కల్లూరులో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామ్ నరసింహారావు మాట్లాడుతూ.. మున్నూరు కాపు సంఘం బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. నాయకులు నరేంద్ర, రమేష్, శ్రీకాంత్, అప్పలనాయుడు, వెంకటేశ్వరరావు, ఏడుకొండలు, కోటయ్య, శ్రీనివాస్, పాల్గొన్నారు.

ఆలయ నూతన కమిటీ ఎన్నిక


ప్రసన్నాంజనేయస్వామి దేవాలయ నూతన కమిటీ


బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం

కారేపల్లి: మండలంలోని సామ్యతండా గ్రామంలో స్వయంబుగా కొలువుతీరిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. దేవాలయ కమిటీ చైర్మన్‌గా దారావత్ కల్యాణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా భూక్యా సక్రియ, ఉపాధ్యక్షులుగా నాగేష్, రాంబాబు, కమిటీ సభ్యులుగా రాజేష్, కిరణ్, మోతిలాల్, గాంధీ, సంతోష్, రమేష్, బన్సిలాల్, రాంబాబు, మహేష్, సక్రు, అశోక్, నాగేష్, రవి, హీరాలాల్, శ్రీను లను ఎన్నుకున్నారు.

బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక..

సత్తుపల్లిటౌన్: తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య సత్తుపల్లి మండల శాఖ అధ్యక్షుడిగా న్యాయవాది కొండపల్లి విజయ్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో జరిగిన సంఘ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా పి.వెంకటకృష్ణప్రసాద్, కోశాధికారిగా మాదిరాజు బంగార్రావు, గౌరవ అధ్యక్షుడిగా చాట్రాతి కృష్ణమోహన్‌రావులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎస్.శివరామప్రసాద్, ఎల్ఎల్ నర్సింహారావు, నాగభూషణం, కొడిమెల అప్పారావు, ఊటుకూరి వినోదరావు, ఎంఎస్ఆర్‌శర్మ, ఎం.వేణుగోపాలరావు, ఎస్.లక్ష్మణ్‌రావు, మల్లికార్జున్‌రావు, ప్రసాద్, కల్యాణ్‌శర్మ,వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం విజయవంతం

బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..


మందులు అందిస్తున్న వైద్యాధికారులు, ట్రస్ట్ సభ్యులు

బోనకల్: మండల కేంద్రంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. వైద్యాధికారులు సాయికుమార్,ఎస్.లావణ్య, పవన్ కుమార్‌లు బీపీ, షుగర్, కంటి, కిడ్నీకి సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు ఆనందరావు, రోషన్‌కుమార్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత హోమియో..

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని శ్రీసత్యసాయి సేవా సమితిలో ఆదివారం ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. రోగులను పరీక్షించి మందులను అందించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ చీకటి వెంకటరామారావు, డాక్టర్ తిరుపతయ్య పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి


డోజర్ నడుపుతున్న ఎమ్మెల్యే రాగమయి, పక్కన నాయకులు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి మున్సిపాలిటీలో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. ఆదివారం సత్తుపల్లి మున్సిపాలిటీలో నూతనంగా కొనుగోలు చేసిన డోజర్ ట్రాక్టర్‌ను మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్‌తో కలిసి ప్రారంభించి నడిపారు. అనంతరం పట్టణంలోని వార్డుల్లో పర్యటించారు. మున్సిపాల్టీలోని 17మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఇంటింటికి వెళ్లి అందించి పరామర్శించారు. ఈ సందర్భంగా వార్డుల్లోని ప్రజలు పారిశుధ్య సమస్యలను ఆమె దృష్టికి తీసుకురాగా.. కమీషనర్ మందా రవిబాబుకు ఫోన్ చేసి సమస్యలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో పాటు ఆయన వ్యవహారతీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలరాణి, కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, కంటే నాగలక్ష్మి, పద్మజ్యోతి, నాగుల్‌మీరా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, నాయకులు చల్లగుళ్ల నర్సింహారావు, చల్లగుండ్ల కృష్ణయ్య, గోలి శ్రీనివాసరెడ్డి, సాంబశివరావు, ప్రసాద్, పింగళి సామేలు, వి.భూషణం, సారధిరెడ్డి పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ..

కల్లూరు: కల్లూరులోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయానంద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాంబారు నాణ్యతను పరిశీలించారు. 600మంది విద్యార్థులకు కేవలం 6కేజీల కందిపప్పుతో నాసిరకంగా సాంబారు తయారు చేయడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉడికీ ఉడకని అన్నాన్ని పెడుతున్నారని, ఒక్కోసారి కడుపులో నొప్పిగా ఉంటుందని, కోతుల బెడదకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, మరుగుదొడ్లను ఆధునీకరించాలని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఇకనైనా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రిన్సిపాల్, సిబ్బందిని ఆదేశించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


కొణిజర్ల: పెద్దమునగాల పాఠశాలలో పూర్వ విద్యార్థులు


ఎస్‌బీఎస్ పాఠశాలలో..

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి బండి శోభనాచలం ప్రభుత్వ పాఠశాలలో 1989–90 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 34ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో.. అలనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఒకరినొకరు పలకరించుకొన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, బాబి, రామిశెట్టి శేఖర్, అయూబ్‌ఖాన్, జగదీష్, ఆర్‌వీఆర్, అరుణ్‌కుమార్, శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావు, సుభాని, రాంబాబు, మధు, రమేష్, కాంతారావు, ముజీబ్, సైతులు పల్లం పుచ్చయ్య, దేవ, మెమోన్‌పాషా, దేవ పాల్గొన్నారు.

పెద్దమునగాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

కొణిజర్ల: మండలంలోని పెద్దమునగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983–84 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో కలుసుకున్నారు. అనంతరం వారికి విద్యనేర్పిన గురువులను సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీనివాసరావు, శ్రీనివాస్, వసంతకుమారి, ఉదయశ్రీ, ప్రభాకర్ సూరి, లక్ష్మీనారాయణ, సతీష్ రెడ్డి, సయ్యద్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

'ఓపెన్'లో చదవండి


మాట్లాడుతున్న రాష్ట్ర కోఆర్డినేటర్ జ్యోతి

వైరా: వివిధ కారణాలతో చదువులకోలేక పోయిన వారికి సార్వత్రిక విద్యా వరంలా మారిందని తెలంగాణ ఓపెన్ స్కూల్స్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఆర్ జ్యోతి, జిల్లా కోఆర్డినేటర్ మద్దినేని పాపారావు అన్నారు. ఆదివారం వైరాలోని ఠాగూర్ విద్యా సంస్థలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. ఓపెన్ స్కూల్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి సెలవు దినంలో నిర్వహించే తరగతులకు తప్పని సరిగా హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో ఠాగూర్ కరస్పాడెంట్ సంక్రాంతి రవికుమార్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ కృష్ణారావు, లింగరావు, సునీత, సంయోగిత తదితరులు పాల్గొన్నారు.

వితరణల వెల్లువ..

పేద విద్యార్థులకు చేయూత



చెక్కు అందిస్తున్న రామారావు

కల్లూరు: కల్లూరు అంబేడ్కర్‌నగర్‌కు చెందిన దామాల వెంకటరమణకు భర్త చనిపోవడంతో కూలీ పనులు చేసుకుంటూ తన ఇద్దరి పిల్లలను బిటెక్ చదివిస్తుంది. నిరుపేదరాలైన తను ఇబ్బంది పడుతుండగా.. స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు వరకా రామారావు విషయాన్ని ఫౌండేషన్ అధినేత శ్రీవ్యాల్ దృష్టికి తీసుకెళ్లాడు. స్పందించిన ఆయన ఆర్థిక సాయం కింద రూ.42 వేల చెక్కు అందించారు. దానిని రామారవు బాధిత కుటుంబానికి ఆదివారం అందజేశారు. అదే విధంగా వీరి చదువుకు అయ్యే మొత్తం ఖర్చు కూడా భరించనున్నట్లు దాతలు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వాలంటీర్లు ఉబ్బన బాబూరావు, రామకృష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అదనపు దుస్తులు వితరణ


దుస్తులను సేకరిస్తున్న లంకా కొండయ్య

మధిర: మధిర పట్టణంలోని ఆజాద్ రోడ్డులో ఉన్న మహాత్మాగాంధీ ఓల్డ్ క్లాత్ బ్యాంకు నిర్వాహకులు లంకా కొండయ్యకు ఆదివారం పలువురు దాతలు అదనంగా ఉన్న దుస్తులను వితరణగా అందజేశారు. స్థానిక సుందరయ్య నగర్‌కు చెందిన రావూరి శ్రీనివాసరావు, గడ్డం హరీష్ కుమార్, శివాలయం మాజీ చైర్మన్ పబ్బతి రమేష్, వంకాయలపాటి నాగేశ్వరరావు తదితరులు నిరుపేదల కోసం అదనపు దుస్తులను ఆయనకు అందించారు. ఈ సందర్భంగా సమాజ సేవ చేస్తున్న కొండయ్యను వారు అభినందించారు.

ఆటోడ్రైవర్ కుటుంబానికి..

కారేపల్లి: తమతోటి ఆటోడ్రైవర్ కుటుంబం ఆపదలో ఉండటంతో.. స్పందించిన తోటి డ్రైవర్లు చేయి చేయి కలిపి అండగా నిలిచారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్ ఖమ్మం ఆటోఅడ్డా (తెలంగాణ ఆటో వర్కర్స్ యూనియన్) ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్ చింతల చిన్నశ్రీను సతీమణి చింతల వజ్రమ్మ ఇటీవల అనారోగ్యానికి గురైంది. దీంతో స్పందించిన డ్రైవర్లు రూ.6,100 నగదుతో పాటు.. 25కేజీల బియ్యం అందించారు. కార్యక్రమంలో ఆటోయూనియన్ వర్కర్లు, నాయకులు ప్రభాకర్, సైదులు, షఫీ, రాము, నాగేశ్వరరావు, సూరి, గని పాల్గొన్నారు.

కోయిల రాములు కుటుంబానికి..

కారేపల్లి: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీఐటీయూ సీనియర్ నాయకుడు కోయిల రాములు కుటుంబానికి సీపీఎం నాయకులు ఆదివారం ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి నరేందర్‌తో పాటు, కోయిల మధు, తుమ్మోజు రామ్మూర్తిలు రాములు కుటుంబాన్ని పరామర్శించి, అన్ని విధాలుగా పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, రమేష్, వెంకటప్పారావు, రాములు, నరసింహారావు, నాగేశ్వరరావు, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ..

తల్లాడ: మండలంలోని నారాయణపురంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు బెల్లంకొండ ఆంజనేయులు మాట్లాడుతూ.. శీలం శ్రీనివాసరెడ్డి మనవడు శీలం అభిరామ్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా సరుకులను అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, వెంకట్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, వెంకనారాయణరెడ్డి, సీతారామిరెడ్డి, నాగిరెడ్డి, కృష్ణారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, రామబ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

దివ్యాంగులకు అన్నదానం..

మధిర: మధిర పట్టణంలోని మానసిక దివ్యాంగుల సేవాసదనంలో ఆదివారం దివ్యాంగులకు అన్నదానం చేశారు. మధిర పోస్టల్ ఏజెంట్ దొడ్డా కృష్ణ, విజయలక్ష్మి దంపతుల కుమారుడు ధనుంజయ్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సేవాసదనం నిర్వాహకురాలు నల్లపు స్వర్ణలత మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని కోరారు.